మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## కొమురవెల్లి మల్లన్న జాతరకు పటిష్టమైన ఏర్పాట్లు

### -పునఃరుద్దరణ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మారెడ్డి

**కొమురవెల్లి, జనవరి 13, ప్రభాతవార్త:**
జాతర ప్రాంతంలోని రోడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయించాలని..దేవాలయ జాతర ప్రదేశములలో 7 సులబ్ కాంప్లెక్స్ నిర్మాణ నిమిత్తం ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయం పున:రుద్దరణ కమిటీ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని దేవాలయం అవరణలో శనివారం జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో దేవాలయ పున:రుద్దరణ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అలయ పున:రుద్దరణ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దాతల సీ ౧ం కింద వంద గదుల ధర్మశాల నిర్మాణం నిమిత్తం ప్రతిపాదనలు పంపడం జరుగుతుందన్నారు. జాతర పార్కింగ్ స్థలములో పూర్తి స్థాయిలో లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గదులు, దర్శనము, ప్రసాదం,శెల్లాయి దుర్వినియోగం కాకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జాతర ప్రాంగణం, పార్కింగ్ ప్రదేశాలలో మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. అవుట్ సోర్సిం సిబ్బందికి గుర్తింపు కార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. నాయిబ్రాహ్మణులకు డ్రెస్ కోడ్ దేవాలయం ద్వారా అందించడం జరుగుతుందన్నారు. మహా మండపంలో నూతనంగా హుండీలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇ-హుండీలు, విరాళముల నిమిత్తం స్కానర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో పున:రుద్దరణ కమిటీ సభ్యులు కొమ్ము రాజేశ్వరి, అంబాల ఉమారాణి, అల్లం శ్రీనివాస్,పయ్యావుల ప్రవీణ్ యాదవ్, బోయిని సాయికుమార్,లింగంపల్లి శ్రీనివాస్, దామోదర్, శ్రీనివాస్, నర్సింహులు, బిక్షపతి, మోహన్‌రెడ్డి వీరభద్రప్ప, శ్రీనివాస్, రమేష్, రమణారెడ్డి, కిరణ్‌కుమార్ యాదవ్, మధుసుధన్, అంజయ్య యాదవ్, అర్చకులు, ఒగ్గు పూజారులు, నాయిబ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

**చేర్యాల,జనవరి 13, ప్రభాతవార్త**
రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన చేర్యాల పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం చేర్యాల మండలం కొత్తదొమ్మాట గ్రామానికి చెందిన చల్ల లక్ష్మి (43) శనివారం చేర్యాల పట్టణానికి వచ్చి పండుగ సామాగ్రిని తీసుకుని లక్ష్మికి దగ్గరి బంధువు అయిన అన్నతో కలిసి టివిఎస్ ఎక్సల్‌పై తన గ్రామానికి తిరిగి వెళ్తున్న క్రమంలో చేర్యాల పట్టణ శివారులో రోడ్డు పనులు చేస్తున్న క్యాటర్ పిల్లర్ (రోడ్డు పనుల్లో భాగంగా కంకర నేర్పే వాహనం) పనులు చేస్తుండగా ఆ వాహనం వెనకాల వీరు ఎక్సల్ బండిని నిలుపుకుని ఉన్నారని, క్యాటర్ పిల్ల్ వాహనం నడుపుతున్న డ్రైవర్ అజాగ్రత్త వల్ల ఒక్కసారిగా మళ్లీ వెనక్కి తిప్పడంతో దీంతో ఒక్కసారిగా లక్ష్మిపైకి దూసు కొళ్ళింది లక్ష్మి అక్కడికక్కడే మృతిచెందగా తన అన్నకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## దుర్వాసనతో ఇబ్బందులకు గురవుతున్న కాలనీ వాసులు

### -నీమ్మకు నిరేత్తినట్లు వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారులు

**నారాయణఖేడ్, జనవరి 13 ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని కోర్టు కాలనీకి చెందిన వాసులు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాని మూడవ వార్డు కాలనీ వాసులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. క్రైస్తవ కాలనీకి పక్కనే క్రైస్తవ సమాదులు ఉన్నాయి. కాలనీ వాసులు ఆయా కార్యక్రమాలు చేసుకోవాలంటే లోపలికి దారి లేకుండా మురుగు నీరేదర్శనమిస్తాయి. సమాదుల లోపలికి వెళ్లాలంటే కాలనీకి చెందిన మురుగు నీరు మొత్తం సమాదుల్లో వెళ్లి దుర్వాసన వస్తుందన్నారు. గత కొన్ని రోజులుగా మురుగు కాల్వలు నిర్మించిన కాంట్రాక్టరు కూడా అక్కడి వరకే నిర్మించి వదిలేశారు. కాలనీ వాసులు ఎన్నో రోజులుగా మున్సిపల్ అధికారులకు తెలిపినా కూడా పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు తెలిపారు. సమాదుల్లోకి మురుగు నీరు చేరడంతో మురుగు నీరు చేరి సమాదులు కూలిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. మురుగు నీరు చేరడంతో అందులో మురుగు నీరు చేరి పెద్దవాగులా కాల్వ ఏర్పాడి పందులు, ఇతర జంతువులు చనిపోవడంతో దుర్వాసన



నారాయణఖేడ్‌లో శ్మశాన వాటికల్లోకి ప్రవహిస్తున్న మురుగు నీరు

రావడంతో అనారోగ్యాలకు గురవుతున్నామని కాలనీ తెలిపారు. గత కొన్ని రోజుల క్రితం మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా నీమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మురుగు నీరు అందులోకి వెళ్లకుండా చూడాలని క్రైస్తవ కాలనీ వాసులు కోరుతున్నారు.మున్సిపల్ అధికారులు స్పందించకుంటే కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం



సమాదుల్లో నిలిచిన మురుగు నీరు

నిర్వహిస్తామని కాలనీ వాసులు హెచ్చరించారు.

**మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి వివరణ:** ఈ మురుగు నీటి విషయమై మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డికి వివరణ కొరగా శ్మశాన వాటిక (సమాధుల్లోకి) మురుగు నీరు రాకుండా తగు ఏర్పాట్లు చేస్తామన్నారు.

## పతంగుల పండగ అంటే ఆనందం, ఆహ్లాదం

### -మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు



పతంగి ఎగరవేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
పతంగుల పండగ అంటే అనందం, అహ్లాదంతో పాటు సూర్యరశ్మి ద్వారా అరోగ్యాన్ని కాపాడుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కోమటిచెరువుపై శనివారం కైట్ ఫెస్టివల్‌ను ప్రారంభించి జిల్లా, రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తానే స్వయంగా పతంగి ఎగరవేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడారు. పతంగులకి దారం అధారం అయితే పిల్లలకు తల్లిదండ్రులు అధారమన్నారు. సిద్దిపేటలో మూడు రోజుల పాటు కన్నుల పండువగా పతంగుల పండగ జరుగుతుందన్నారు. మకర సంక్రాంతి అనేతి శీతాకాలపు అధికారిక ముగింపు అని వెచ్చని వేడి వేసవి కాలం ప్రారంభం అవుతుందన్నారు. పాత రోజుల సంస్కృతి, సం ప్రదాయానుసారంగా ముందుకు సాగాలన్నారు. యువత ప్రతి అంశంలో స్పూర్తిగా నిలువాలన్నారు.

**పలు కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**
మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సిద్దిపేట పట్టణంలో నిర్వహించిన పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. పట్టణంలోని దర్గాలో నిర్వహించిన ఉర్సు ఉత్సవాల్లో హరీష్‌రావు పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని మత పెద్దల అశీస్సులు తీసుకున్నారు. సిద్దిపేట భారత్‌నగర్‌లో నిర్వహించిన ముగ్గుల పోటీలో పాల్గొని బహుతులు ప్రధానం చేశారు. ప్లాస్టిక్ రహితంగా ఉండేలా స్టీల్ ప్లేట్స్‌ను బహుమతులుగా ఇచ్చి ప్రజల్లో చైతన్యం తెచ్చిన కౌన్సిలర్ సుందర్‌ను అభినందించారు. ప్లాస్టిక్ రహిత సిద్దిపేటలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. క్యాంపు కార్యాలయంలో వివిధ సంఘాల క్యాలెండర్స్‌ను అయన అవిష్కరించారు. చిన్నకోడూరు మండల పరిధిలోని గోనెపల్లి గ్రామంలో నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలను అయన ప్రారంభించారు. అయా కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజుల రాజనర్సు, పట్టణ బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, పాల సాయిరాం, రాజనర్సు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు ముస్తాబయిన పొట్లపల్లి శైవక్షేత్రం



పొట్లపల్లి గ్రామంలోని పురాతన మల్లిఖార్జునస్వామి దేవాలయం దృశ్యం

### -సర్వాంగసుదరంగా అలంకరించిన రాగుల మల్లిఖార్జునస్వామి ఆలయం
### -ఆలయానికి నిరంతరాయంగా బస్‌సర్వీసులు

**హుస్నాబాద్,జనవరి13,ప్రభాతవార్త**
దక్షిణకాశీగా పేరుగాంచిన అష్టాదశ శక్తి పీఠాలలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఉన్న పురాతన మొట్టమొదటి శైవక్షేత్రంగా పిలవబడుతున్న సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి గ్రామంలోని రాగుల మల్లిఖార్జునస్వామి పురాత శైవక్షేత్రం విశేషంగా భక్తుల పూజలను అందుకుంటోంది. క్రీస్తుపూర్వం పొట్లపల్లి గ్రామంలోని సరస్వతి క్షేత్రం,పంచమక్షేత్రం, రుషి పంచక్షేత్రం,త్రిలింగపుణ్యక్షేత్రంగా ఈ ఆలయం కొలవబుతోంది.ఈ అలయంలో దాదాపు 100ఆలయాలు కాలగర్భంలో కలిసిపోయినట్లు చరిత్ర చెబుతోంది.దక్షిణకాశీగా పిలబడుతున్న (శ్రీశైలం)ఈ అలయాన్ని దక్షిణకాశీగా ఉన్నట్లు శాసనముల ద్వార పురాణం తెలుపుతోంది.ఈ క్షేత్రంలో మహాశవరాత్రి సందర్భంగా భక్తులు అనేక పూజా కార్యక్రమాలను నిర్వహించుకుంటారు.ఈ నేపధ్యంలోనే భోగి మకరసంక్రాంతి సందరన్భంగా బ్రహ్మోత్సవాలు సరుపుతారు.శ్రీ స్వయంభూ పార్వతీ భ్రమరాంభసమేత రాగుల మల్లిఖార్జునస్వామి పురాత ఆలయం ఈ సంక్రాంతి పర్వదినం సందర్భంగా బ్రహ్మోత్సవాలకు భక్తులకు సౌకర్యాల కోసం సర్వాంగసుందరంగా అలంకరించారు.ఈ సందర్భంగా ఈ నెల 14న ఆదివారంనాడు ఉదయం 8గంటలకు గణపతిపూజ,9గంటలకు సహస్రనామార్చనలు,10గంటలకు రుద్రాభిషేకములు,శివకళ్యాణము,శ్రీపార్వతి భ్రమరాంభ అమ్మవారి కుంకుమార్చనలు, మహానివేదన,హారతి,మంత్రపుష్పం,తీర్థప్రసాదవ ఇనియోగం కార్యక్రమాలను నిర్వహిస్తారు.అలాగే 15న సోమవారం నాడు 8గంటకు అభిషేకములు, దిష్టి కుంభం,వీరభద్రస్వామి భద్రకాళిపూజ అనంతరం సాయంత్రం బండ్లు తిరుగుట,బోనాలు,పట్నాలు రాత్రి పదిగంటలకు అగ్నిప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తారని మరుసటి మంగళవారం 16న తెల్లవారుఝామున 4గంటలకు అగ్నిగుండాలు,గెలుపు,గోపూజ అభిషేకములు,నివేదన,మంగళహారతి ,మంత్రపుష్పం,తీర్థప్రసాద వినియోగం ఉంటాయని వంశపారపర్య అర్చకులు అంబాలమతం మహేశ్వర్,భద్రయ్యలతో పాటు భక్తసమాజం వివరించింది.ఈ దేవాలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించుకునేందుకు హుస్నాబాద్ నుండి ఉదయం పొట్లపల్లి గ్రామానికి 6గంటలకు బస్ సౌకర్యంను మధ్యాహ్నం 12గంటలవరకు నడుపుతారని అలాగే సాయంత్రం 5గంటలనుండి 6గంటల వరకు బస్ సౌకర్యం ఉంటుదని వారు వివరించారు.

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగవద్దు

### -కొండపోచమ్మ వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఏసిపి

**జగదేవ్‌పూర్, జనవరి 13 (ప్రభాతవార్త):**
కొండపోచమ్మ జాతర ఉత్సవాలు సంక్రాంతి పండుగ అనంతరం భారీ ఎత్తున జరుగనుండడంతో శనివారం ఆలయ పరిసరాలను గజ్వేల్ ఏసిపి రమేష్ స్థానిక సర్పంచ్ గర్నెపల్లి రజిత రమేష్, సిఐ జానకిరాంరెడ్డి, జగదేవ్‌పూర్ ఎస్ఐ చంద్రమోహన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు లక్షల సంఖ్యలో భక్తులు రానున్నారని,వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని,అక్కడ కూడా ప్రయాణికులకు ఇబ్బంది కాకుండా భారికేడ్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ఆలయం వద్ద వ్యాపారం నిర్వహిస్తున్న దుకాణదారులు రోడ్డు పైకి సామాగ్రి పెట్టవద్దని, ఎవరైనా అలా చేసినట్లయితే నచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**అమ్మవారి ప్రతిష్టకు భంగం కలిగించవద్దు**
జాతర ఉత్సవాలకు విచ్చేస్తున్న భక్తులు భక్తి శ్రద్దలతో అమ్మవారిని దర్శించుకోవాలని, అలా కాకుండా అమ్మవారి ప్రతిష్టకు భంగం కలిగించేవిధంగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని హెచ్చరించారు. ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి, సిబ్బంది వెంకట్‌రెడ్డి, కనకయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, పోలీస్ సిబ్బంది రాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



భద్రత ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేస్తున్న ఏసిపి రమేష్

## అంగరంగ వైభవంగా గోదా రంగనాథ స్వామి కల్యాణ మహోత్సవం



స్వామివారి పల్లకి సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

**మెదక్ అర్బన్, జనవరి13 ప్రభాతవార్త:**
మెదక్ పట్టణంలో బాలాజీ మందిరంలో శనివారం అంగరంగ వైభవంగా గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ పాల్గొని వేద పండితుల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ గోదా రంగనాథ స్వామి కృపతో మెదక్ నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ కౌన్సిలర్లు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## డ్రోన్ స్ప్రేతో రైతులకు లాభదాయకం

**జగదేవ్‌పూర్, జనవరి 13 (ప్రభాతవార్త):**
రైతులు పంటలపై డ్రోన్‌తో పిచికారి చేసుకున్నట్లయితే ఎంతో లాభదాయకంగా ఉంటుందని మండల వ్యవసాయాధికారి వసంతరావు అన్నారు. మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామంలో శనివారం ఓ రైతు పొలంలో డ్రోన్‌తో నానో యూరియా స్ప్రే చేయించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయంలో కూలీల కొరత ఏర్పడుతుందని, ఈ కొరతను అధిగమించడంతో పాటు ఖర్చులను తగ్గించుకోవడానికి డ్రోన్ స్ప్రేను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కృష్ణమూర్తి, రైతులు కనకయ్య, అయ్యాలం, బోయిని కనకయ్య, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.



చాట్లపల్లిలో డ్రోన్ స్ప్రేపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## రసవత్తరంగా కబడ్డీ పోటీలు



కబడ్డీ ఆడుతున్న పురుషుల జట్టు

**గజ్వేల్, జనవరి 13 (ప్రభాతవార్త):**
గజ్వేల్ పట్టణంలో గత రెండు రోజులుగా జరుగుతున్న 49వ జూనియర్ ఇంటర్ జిల్లా కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలు మూడవ రోజు రసవత్తరంగా కొనసాగాయి. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు గజ్వేల్‌లో జరగడంతో చుట్టు పక్కల గ్రామాల యువతీ, యువకులు పెద్దఎత్తున పోటీలను తిలకించారు. శుక్రవారం లీగ్ మ్యాచ్‌లు పూర్తి కాగా శనివారం నాకౌట్ మ్యాచ్‌లు జరిగాయి. పురుషుల విభాగంలో నల్లగొండ-వరంగల్, గద్వాల్-నాగర్‌కర్నూల్, మేడ్చల్-జనగాం, ఆసిఫాబాద్-సూర్యపేట్, రంగారెడ్డి-మహబూబ్‌నగర్, హన్మకొండ-వనపర్తి, మహబూబ్‌నగర్-సిద్దిపేట, నిజామాబాద్-కరీంనగర్ మ్యాచ్‌లు హోరాహోరీగా జరిగాయి. మహిళల విభాగంలో రంగారెడ్డి-నారాయణపేట్, ఆదిలాబాద్-కరీంనగర్, సంగారెడ్డి-భూపాల్‌పల్లి, కొత్తగూడెం-నగర్‌కర్నూల్, నల్లగొండ-మహబూబ్‌నగర్, యాదాద్రి భువనగిరి-సూర్యపేట, మెదక్-మేడ్చల్, ఖమ్మం-గద్వాల్ జట్ల మధ్య పోటీలు జరిగాయి. కబడ్డీ పోటీలను ఉద్దేశించి జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్, ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ళ శివకుమార్‌లు మాట్లాడుతూ గత రెండు రోజుల నుండి రాష్ట్ర స్థాయి పోటీలకు సహకరిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులకు, పీఈటీలకు, వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపారు. గజ్వేల్ గడ్డపై రాష్ట్ర స్థాయి క్రీడా వేదిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు సంపంగి రాజు, కోశాధికారి కుంట సత్యం, సంయుక్త కార్యదర్శి సిహెచ్. మహేష్, నరేంద్రబాబు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, జనవరి13 ప్రభాతవార్త:**
సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ రాజర్షిషా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భోగభాగ్యాలనిచ్చే భోగి, సరదాలు పంచే సంక్రాంతి వేడుకలు ప్రజలందరికీ మరింత ఆనందం పంచాలని ఆకాంక్షించారు. ఈ నూతన సంవత్సరంలో అన్ని శుభాలే సమకూరాలని, అనుకున్న పనులన్నీ నెరవేరాలని, ఏడాది పొడగునా ఇంటింటా సిరుల కాంతులు విలసిల్లాలని అభిలషించారు.

### జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భూమి కబ్జా
#### -పోలీసు ఠాణా వద్ద ప్రజల ధర్నా

**సంగారెడ్డి టౌన్, జనవరి 13, ప్రభాతవార్త:** అక్రమార్కుల ఆక్రమణకు కాదేది అనర్హమన్నట్లుగా అక్రమార్కులు ఏకంగా జిల్లా కేంద్రంలోనే ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్న సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని 8వ వార్డులో 8వందల గజాల ప్రభుత్వ భూమిని కొందరు ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపిస్తూ వార్డు ప్రజలు పట్టణ పోలీసు ఠాణాలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఫిర్యాదు దారులు మాట్లాడుతూ 1959లో నీలం సంజీవయ్య ముఖ్యమంత్రి కాలనీ ప్రజల శ్రేయస్సు కొరకు స్థలాన్ని కేటాయించడం జరిగిందని, మెయిన్ రోడ్డుకు పక్కనే ఖాళీ స్థలం ఉండటంతో కొందరు అక్రమార్కులు ప్రభుత్వ స్థలంపై కన్నే కబ్జా చేసుకుంటున్నారని మండిపడ్డారు. సంక్రాంతి పండను పురష్కరించుకుని వరుస సెలవులు ఉండటాన్ని పసిగట్టి కబ్జాచేసేందుకు నిర్మాణాలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌ను కలుసుకుని ఆక్రమణ విషయాన్ని వివరిస్తామన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర తెర లాంటిది

### -కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికి అందాలి
### -కేంద్ర ప్రభుత్వ జాయింట్ సెక్రటరీ అజయ్‌గుప్తా

**జగదేవ్‌పూర్, జనవరి 13 (ప్రభాతవార్త):**
వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఒక తెర లాంటిదని కేంద్ర ప్రభుత్వ జాయింట్ సెక్రటరీ అజయ్‌గుప్త అన్నారు. శనివారం మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ అవగాహన కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేలా ఏర్పాటుచేసిన స్టాళ్ళను సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికసిత్ భారత్ సంయల్ప యాత్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ ఫలాలు ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయని తెలుసుకోవడానికి ఏర్పాటు చేసిందని, ఈ యాత్ర ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకొని నేరుగా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి దృష్టికి ప్రతి విషయాన్ని తీసుకెళ్ళడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి కుటుంబానికి అందేలా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్ మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర డిసెంబర్ నుండి జనవరి 26 వరకు కొనసాగుతుందని, రోజుకు 14 గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు 343 గ్రామాల్లో వికసిత్ సంకల్ప యాత్ర నిర్వహించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలకు గానూ బహుమతులు అందజేశారు. అదేవిధంగా జగదేవ్‌పూర్ మండల సమాఖ్యకు రూ.2 కోట్ల చెక్కును అందజేశారు. అంతకు ముందు వారికి స్థానిక సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్‌గుప్త, ఎస్‌బిఐ ఆర్ఎం అరుణ జ్యోతి, జిల్లా స్థాయి అధికారులతో కలిసి పుష్పగుచ్చం అందజేసి డప్పుచప్పుళ్ళతో, బతుకమ్మలు, బోనాలతో పెద్దఎత్తున స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేషంగౌడ్, ఎపిడి జయదేవ్, మండల ప్రత్యేకాధికారి, జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్, ఎంపిడిఓ శ్రీనివాస్‌వర్మ, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు మాసూరి కావ్య దర్గయ్య, లీడ్ బ్యాంక్ మేనేజర్, మండల కో-ఆప్షన్ సభ్యుడు ఎక్బాల్, స్థానిక ఉపసర్పంచ్ సయ్యద్ అజాం, మండల వ్యవసాయాధికారి వసంతరావు, ఎస్‌బిఐ మేనేజర్ బీరేంద్ర కుమార్‌దాస్, క్యాష్ ఆఫీసర్ నవీన్, ఆర్‌బిఐ అధికారులు సంతోష్, పరమేశ్వర్, సిబ్బంది అప్పారావు, చంద్రశేఖర్, రాజు, బ్యాంక్ మిత్రలు బరిగె రాణి, మురళి, గ్రామపంచాయతీ కార్యదర్శి సాయిబాబా, నాగరాజు, మల్లేశం, కృష్ణారెడ్డి, సతీష్, సంతోష్, రవి తదితరులు పాల్గొన్నారు.




మన సంకల్పం వికసిత్ భారత్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## అందరికీ ఆదర్శం హౌసింగ్ బోర్డు యువత

### -క్రీడాకారుల ప్రతిభ వెలికితీస్తాం

### -మాజీ కౌన్సిలర్ తిమ్మన్నగారి అనిల్ కుమార్



టాస్ వేసి క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న తిమ్మన్నగారి అనిల్ కుమార్

**మెదక్ అర్బన్, జనవరి13 ప్రభాతవార్త:** హౌసింగ్ బోర్డు యువత అందరికీ ఆదర్శమని హరితమిత్ర అవార్డు గ్రహీత, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ తిమ్మన్నగారి అనిల్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో హౌసింగ్ బోర్డు ప్రీమియర్ లీగ్ సీజన్-3ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ ఐక్యతతో ఉండి హౌసింగ్ బోర్డు అభివృద్ధికి పాటుపడుదామన్నారు. క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయడం కోసం ప్రీమియర్ లీగ్ లాంటి టౌర్నమెంట్స్ ప్రతియేటా మూడు సార్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. పెద్దఎత్తున యువత ఉన్న హౌసింగ్ బోర్డులో సేవా కార్యక్రమాలతో పాటు అభివృద్ధి విషయంలోనూ యువత ముందుంటారని ఆయన కొనియాడారు. వార్డుల్లో అన్ని పండుగలను ఎంతో ఆనందోత్సాహాల మధ్య కులమతాలకు అతీతంగా జరుపుకుంటామన్నారు. మొత్తం ఆరు జట్లు టోర్నీలో పాల్గొంటుండగా మూడురోజుల పాటు క్రికెట్ పోటీలు కొనసాగుతాయని అనిల్ కుమార్ తెలిపారు. చివరి రోజు ట్రోఫీ ప్రధానోత్సవానికి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ముఖ్య అతిథిగా పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తారని తిమ్మన్నగారి అనిల్ కుమార్ తెలిపారు.

## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం



వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేస్తున్న దృశ్యం

**వెల్దుర్తి, జనవరి13 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తిలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో శనివారం మేడ్చల్‌లోని ఆక్సివిజన్ లెజర్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ సౌజన్య, సురేష్‌ల ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించగా మాజీ జెడ్పీటీసీ ఆముద ఆంజనేయులు, మాజీ సర్పంచి భూమయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంత ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరానికి తరలి వచ్చి చికిత్సలు చేయించుకున్నారు. తలనొప్పి, చూపు తగ్గుట, కంటిలో నొప్పి, కళ్ల ఎర్రబడుట, కంటి నుండి నీళ్ల కారుట వంటి సమస్యలకు చికిత్సలను నిర్వహించారు. కంప్యూటర్ ద్వారా పరిపూర్ణ కంటి పరీక్ష, కట్లు లేకుండా కంట్లో అద్దాలు అమర్చనున్నట్లు డాక్టర్ల తెలిపారు. రోగులను పరీక్షించి చికిత్సలు అవసరమైన వారు ఆసుపత్రికి వచ్చినట్లయితే వారికి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని వారు తెలిపారు.

## వాహనదారులకు పెండింగ్ చలాన్లపై అవగాహన



వాహనదారులకు పెండింగ్ చలాన్లపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**వెల్దుర్తి, జనవరి13 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తిలో శనివారం వాహనదారులకు పెండింగ్ చలాన్లపై పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శనివారం సంత కావడంతో పరిసర ప్రాంత ప్రజలు భారీగా సంతకు చేరుకోవడంతో ఈ సందర్భంగా వాహనదారులకు పోలీసులు పెండింగ్ చలాన్లపై అవగాహన కల్పించారు. జనవరి 31వ తేదీ వరకు పెండింగ్‌లో ఉన్న చలాన్లను 80 శాతం రాయితీతో కట్టుకోవడానికి ప్రభుత్వం వీలు కల్పించినది, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్లపై 70 శాతం రాయితీ ఉందని పోలీసులు వివరించారు.

## అంసానిపల్లిలో అయోధ్య రామయ్య అక్షింతల పంపిణీ

**కొల్చారం, జనవరి13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అంసానిపల్లి గ్రామంలో శనివారం ఇంటింటికీ, గడపగడపకు అయోధ్య రామయ్య అక్షింతలను వితరణ చేశారు. ఉత్తర్ ప్రదేశ్‌లోని అయోధ్య నుంచి అంసాన్‌పల్లి గ్రామానికి చేరుకున్న అక్షింతలను రామ భక్తులు ఇంటింటికీ తిరిగి అక్షింతలను పంపిణీ చేశారు. అయోధ్య అక్షింతలను పంపిణీ చేసేందుకు వచ్చిన భక్తులకు ఇండ్ల నుండి మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలకగా భక్తులు అక్షింతలను గ్రామంలోని వెంకటేశ్వర ఆలయం, హనుమాన్ ఆలయాల నుండి ప్రత్యేక పూజలు చేసి అనంతరం గ్రామంలోని పురవీధుల గుండా అక్షింతలతో ఊరేగింపుగా వెళ్లి ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు గల్వ ఇంద్రసేనారెడ్డి, వెంకట్‌గౌడ్, నారాయణ, రమేష్, నర్సాగౌడ్, యాదగిరి, వెంకటేషం, మన్నె రాములు, నాగేశ్వరరావు, శ్రీనివాస్, భద్రప్ప, గొల్పోల్ల రాములు, రాము, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నత్నాయపల్లిలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



నత్నాయపల్లిలో గ్రామంలో వికసిత భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న ప్రభుత్వ అధికారులు

**నర్సాపూర్, జనవరి 13.ప్రభాతవార్త:** నర్సాపూర్ మండల పరిధిలోని నత్నాయపల్లి గ్రామంలో శనివారం ప్రభుత్వ అధికారులు. ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొనగా వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈమేరకు గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రభుత్వ అధికారులు గ్రామంలో పర్యటించి గ్రామ ప్రజలకు క్లప్తంగా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాయమ్మ సత్యనారాయణ,నర్సాపూర్ బిజెపి మండల అధ్యక్షులు నీలి నాగేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సంగీత,ఫీల్డ్ అసిస్టెంట్ గున్నాల పోచన్నా, వార్డు సభ్యులు జిల్లా మహేశ్వర్ లతో పాటు బ్యాంక్ అధికారులు, వైద్యాధికారులు, వ్యవసాయాధికారులు, ప్రజా ప్రతినిధులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



నర్సాపూర్‌లో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో వేసిన ముగ్గులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి తదితరులు



నర్సాపూర్‌లో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలైన మహిళలకు బహుమతులను అందజేసిన ఎమ్మెల్యే సునీతారెడ్డి తదితరులు



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థినిలు



ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న కౌన్సిలర్ చోళ మేఘమాల రామ్‌చరణ్ యాదవ్



ముగ్గుల పోటీలో పాల్గొన్న పరిశ్రమ మహిళా ఉద్యోగులు



బహుమతి అందజేస్తున్న కౌన్సిలర్ గుంటుకు శిరీష రాజు

# తెలుగు సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ

**నర్సాపూర్ మండలంలో...**

**నర్సాపూర్,జనవరి 13.ప్రభాతవార్త:** సంక్రాంతి ముగ్గులు తెలంగాణ సంస్కృతికి,సాంప్రదాయాలకు ప్రతీకలని, మహిళలను ప్రోత్సహించే విధంగా ఈ ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు.శనివారం నర్సాపూర్‌మున్సిఫల్ పరిధిలోని 10 వ వార్డు, 11 వ వార్డు మహిళలకు సంక్రాంతి పండగను పురస్కరించుకొని బిఆర్ఎస్ నాయకులు రింగుల ప్రసాద్ అధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సునీతారెడ్డి పాల్గొని ముగ్గులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి,సాంప్రదాయాలను గౌరవించె విధంగ మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు.సంక్రాంతి పండగ అంటే మహిళలకు ఎంతో ప్రీతికరమని అంతేగాక వారికి సంక్రాంతి పండగ అంటే ఎంతో ప్రాముఖ్యత ను సంతరించుకుంటుందన్నారు.ముగ్గులు వేయడమంటే తనకు కూడ చిన్నప్పటినుండి ఆసక్తి ఉండేదని అందుకే తాను కూడఎంతో ఇష్టంతో ముగ్గులు వేస్తానని ఆమె గుర్తు చేశారు.నర్సాపూర్ పట్టణంలో ఈ సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం సంతోషకరమని పేర్కొంటు ఇక్కడ కూడ తాను ముగ్గులు వేశానని ఎమ్మెల్యే సునీతారెడ్డి తెలిపారు. ఈ మేరకు ఈ ముగ్గులపోటీల్లో విజేత లైన మహిళలకు ఎమ్మెల్యే సునీతారెడ్డి చేతుల మీదుగా బహుమతలను అందజేయడం జరిగింది. ఈ ముగ్గుల పోటీల్లో మొదటిబహుమతి, రెండవ బహుమతి, మూడవ బహుమతి లు వచ్చిన మహిళలకు బహుమతులు ఇవ్వగా ఈ ముగుగ్ల పోటీల్లోపాల్గొన్న మహిళలందరికి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో నిర్వాహకుల రింగుల ప్రసాద్ తో పాటు మున్సిపల్ ఇంచార్జీ చైర్మన్ ఎండి నహిమొద్దీన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కౌన్సిలర్ అశోక్‌గౌడ్,కౌన్సిలర్ రాంచందర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు పంబళ్ళ బిక్షపతి, నాయకులు సత్యంగౌడ్, కుమ్మరి నాగేశ్,కృపాచారి,ఆంజనేయులుగౌడ్, జ్ఞానేశ్వర్ గుప్త, నాగరాజుగౌడ్,శ్రావణ్,తొంట వినయ్, వంజరి శ్రీనివాస్, రవిందర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

**ఎల్లంకి ఇంజనీరింగ్ కళాశాలలో..**

**అమీన్‌పూర్, జనవరి13 ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లాలోని పటేల్ గూడలో ఉన్నటువంటి ప్రముఖ కళాశాల అయిన ఎల్లంకి ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. కళాశాలలోని విద్యార్థులు రంగోలి ముగ్గుల పోటీలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఉపాధ్యాయులతో కలిసి గాలిపటాలు ఎగరేస్తూ కళాశాల ప్రాంగణమంతా సంబరాల వేదికగా అందరినీ ఆకట్టుకున్నారు. సాంస్కృతిక, క్రీడా పోటీల్లో గెలిచిన విద్యార్థులకు యాజమాన్యం చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సదాశివరెడ్డి, డైరెక్టర్ సాంబశివరెడ్డి, సెక్రటరీ దయాకర్‌రెడ్డి, సంజీవరెడ్డి, ప్రిన్సిపాల్ జాన్‌పాల్, డిప్లొమా ప్రిన్సిపాల్ శ్రవణ్ కుమార్‌రెడ్డి, సాంస్కృతిక, క్రీడా నిర్వాహక కమిటీ కోఆర్డినేటర్ శరత్ చంద్ర, ఉపాధ్యాయులు రవిచంద్ర, రవి కుమార్, దీపిక, ఖదీర్, సంతోష్, బుచ్చిరెడ్డి, శేఖర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

**మెదక్ పట్టణంలో...**

**మెదక్ అర్బన్, జనవరి13 ప్రభాతవార్త:** తెలుగు సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని 24వ వార్డు కౌన్సిలర్ చోళ మేఘమాల రాంచరణ్ యాదవ్ అన్నారు. శనివారం మెదక్ పట్టణంలోని 24వ వార్డులోని శ్రీనివాస కళాశాల ప్రాంగణంలో స్థానిక కౌన్సిలర్ చోళ మేఘమాల రామ్‌చరణ్ యాదవ్ ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మహిళలు పెద్దఎత్తున పల్గొని ముగ్గులు వేశారు. పాశ్చాత్య పోకడలకు పోయి మన సంస్కృతిని మరిచిపోతున్నామని, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా అందరూ ఏకమయ్యేలా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని కౌన్సిలర్ చోళ మేఘమాల రామ్ చరణ్ యాదవ్ అన్నారు. ప్రతి సారి ఇలాంటి పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతిని శిరీష, ద్వితీయ బహుమతిని హారిక, తృతీయ బహుమతిని వైష్ణవిలు సొంతం చేసుకున్నారు. ఈ పోటీల్లో వార్డు ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**చిన్నశంకరంపేట మండలంలో..**

**చిన్నశంకరంపేట,జనవరి 13,ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలం చందంపేటలోని ఎంఎస్ఎన్ పరిశ్రమలో శనివారం యజమాన్యం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో మహిళా ఉద్యోగులు ఉత్సహంగా పాల్గొన్నారు. ముగ్గుల పోటీలో గెలిచిన వారికి బహుమతులను అందించారు. పరిశ్రమ యజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

**గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో...**

**గజ్వేల్, జనవరి 13 (ప్రభాతవార్త):** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో స్థానిక కౌన్సిలర్ షహనాజ్ సమీర్, సహాయ యూత్ ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ షహనాజ్ సమీర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా మా వార్డులో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఈసారి కూడా పోటీలు నిర్వహించగా పెద్దఎత్తున మహిళలు, చిన్నారులు పాల్గొన్నారని తెలిపారు. ముగ్గులు వేయడం ఒక కళ అని, మానసిక వికాసానికి ముగ్గులు దోహదపడతాయన్నారు. ముగ్గుల పోటీల్లో అద్భుతమైన ముగ్గు వేసిన ప్రథమ బహుమతి శ్రీజ, ద్వితీయ బహుమతి సాధన, పూజ, తృతీయ బహుమతి భవాని, చందనలకు, అలాగే పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురోహితుడు శ్యాంప్రసాద్‌శర్మ, శ్రీనివాస్, సింది రమేష్, అభిలాష్, రాజు, జమీల్, వేణు, అఖిల్, సమీర్, వంశీ, అభిలాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**19వ వార్డులో...** సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని గజ్వేల్ పట్టణంలోని 19వ వార్డు భారత్‌నగర్ గోదాం వద్ద గల మైదానంలో స్థానిక కౌన్సిలర్ గుంటుకు శిరీష రాజు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ముగ్గుల పోటీల్లో పెద్దఎత్తున పాల్గొన్నారు. పోటీల్లో ప్రథమ బహుమతి రూప, ద్వితీయ బహుమతి జ్యోతి, చిన్నారులు వర్ష, శైలజలు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## కుటుంబ పాలనకు విముక్తి కల్పించిన తెలంగాణ ప్రజలు



విలేకరులతో మాట్లాడుతున్న మైనంపల్లి హన్మంతరావు

### -ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంది

### -మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

**గజ్వేల్, జనవరి 13 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలువాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ మండలం దిలాల్‌పూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీనృసింహ్మస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు కుటుంబ పాలనకు విముక్తి కలిగించి అభివృద్ధిని కోరుతూ కాంగ్రెస్‌ను గెలిపించాన్నారు. రానున్న రోజుల్లో సిఎం రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజలకు ఆరు గ్యారంటీల హామీలను తీర్చేందుకు కృషి చేస్తామన్నారు. అంతకు ముందు దేవాలయంలో వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మైనంపల్లి హన్మంతరావు గజ్వేల్‌కు విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, మండల యువజన అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెజుగామ శివారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొనగారి రాజు, పంజాల రాజుగౌడ్, చింటు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మానం



నర్సాపూర్‌లోని శ్రీ వీరబ్రహేంద్రస్వామి ఆలయం వద్ద ఎమ్మెల్యే సునీతారెడ్డి శాలువాతో సన్మానించిన విశ్వబ్రాహ్మణ ,విశ్వకర్మ సంఘం నాయకులు తదితరులు

**నర్సాపూర్, జనవరి 13.ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణ సమీపంలోని నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్ద చింతకుంట గ్రామ శివారులో వెలిసిన శ్రీ వీరబ్రహేంద్ర స్వామి ఆలయం వద్ద నర్సాపూర్ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం అధ్వర్యంలో ఎమ్మెల్యే సునీతారెడ్డి ని శాలూవాతో ఘనంగా సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే సునీతారెడ్డి శ్రీ వీరబ్రహేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ శ్రీ వీరబ్రహేంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని ఆమె హామీ ఇచ్చారు.ఈ ఆలయంలో వసతుల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బిక్షపతిచారి,జిల్లా ప్రధాన కార్యదర్శి కృపాచారి,విశ్వబ్రాహ్మణ రాష్ట్ర యోజన కౌన్సిల్ సభ్యులు వెంకటాచారి, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు నరెందర్‌చారి, శివ్వంపేట అధ్యక్షులు అశోక్‌చారి,బాస్కర్‌చారి,మాజీ అధ్యక్షులు లింగంచారి, నాయకులు అంజయ్యచారి, రాములుచారి, సదానంద్‌చారి,కార్యవర్గ సభ్యులు కాళిదాస్‌చారి,సతీష్‌చారి, దయానంద్‌చారి, ప్రవీణ్‌చారి,వెంకటేశ్‌చారి, అనిల్‌చారి, మురళీచారి, గోవింద్‌చారి,ఆలయ పూజారి రాంచంద్రంచారి తదితరులు పాల్గొన్నారు.

## సురంగల్‌లో అయోధ్య రాముని అక్షింతల వితరణ

**మొయినాబాద్, జనవరి 13 ప్రభాతవార్త:** అయోధ్యలోని రామ మందిరం నుంచి తీసుకువచ్చిన అక్షింతల వితరణ కార్యక్రమాన్ని శని వారం మండలంలోని సురంగల్ గ్రామంలో గడప గడపకు చేప ట్టారు. మండల పరిధిలోని సురంగల్ గ్రామంలో పార్టీలకు, రాజకీ యాలకు అతీతంగా రామభక్తులంతా ఒక తాటిపైకి వచ్చి గ్రామంలో గడప గడపకు తిరిగి స్వామి వారి అక్షింతలు అందజేశారు. అంతకు ముందు గ్రామంలోని ఆంజనేయ స్వామి వారి ఆలయ సన్నిధిలో అక్షింతలు ఉంచి పూజలు చేశారు. శ్రీరాముడి భక్తి పాటలు పాడుతూ జై శ్రీరాం నినాదంతో ఊరేగింపు నిర్వహించారు. అయోధ్య శ్రీరాముని అక్షింతలు తమకు అందడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నా మని స్థానిక ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఈగ పెద్ద వెంకట్‌రెడ్డి, నిర్దుల మహేందర్ రెడ్డి, అవుసుల భాస్కరా చారి, గుమ్మళ్ల సీతారాంరెడ్డి, కందికొండ మల్లేష్, యాలాల గౌతం రెడ్డి, పోతుల ప్రభుదాస్, కొంగరి నారాయణరెడ్డి, కందికొండ ప్రశాం త్‌గౌడ్, ఈగ మాణిక్‌రెడ్డి, ఈగ మహేష్‌రెడ్డి, దుర్గం పాండు యాద వ్, బేగరి పెద్ద రాజు, కోమటి వేణుగుప్త, చేగూరి మధుసూధన్ గౌడ్, గాండ్ల శ్రీకాంత్, బొర్ర సందీప్‌కుమార్, బేగరి వినోద్‌కుమార్, బొర్ర శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పండగకు ఊరెళ్తున్నారా.. తస్మాత్ జాగ్రత

### ఆదిభట్ల ప్రజలకు పోలీసుల సూచనలు

**ఆదిభట్ల జనవరి13,ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగ సందర్భాంగా ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలకు పోలీ సులు పలు సూచనలు చేశారు.ఆటోకు మైకు అమర్చి ఊరు ఊరు తిరిగి దండోరా వేయించారు.ముఖ్యంగా సొంత గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఎటువంటి నగలు డబ్బులు ఉంచకూడదని సూచించారు. విలువైన వస్తు వులను దొంగలబారిన పడకుండా బ్యాంకు లాకర్లలో పెట్టుకోవాలని కోరారు.ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. అలాగే ఊరికి వెళ్తున్నాం అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టడం చేయకూడదని,ఇంటి తాళం బయటికి కనిపించకుం డా చూసుకోవాలని తెలిపారు.అలాగే గ్యాస్ సిలిండర్ ఆఫ్ చేయడం మర్చిపోవద్దు వీలైతే సిసి కెమెరాలు అమర్చి మొబైల్ అనుసంధానం చేసుకోవాలని తెలిపారు

## తాడిపర్తిలో టిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**యాచారం జనవరి13,ప్రభాతవార్త :** యాచారం మండల పరిధి. లోని తాడిపర్తి గ్రామంలో టిపిఎల్-6 క్రికెట్ టోర్నమెంట్‌ను సర్పంచ్ దూస రమేష్,ఎంపిటిసి బాబు,పిఎసిఎస్ డైరెక్టర్ శశికళ సత్యనారాయణ,వార్డు సభ్యులతో కలిసి ప్రారంభించారు.మొదటి బహుమతి గెలిచిన జట్టుకు పిఎసిఎస్ డైరెక్టర్ శశికళ సత్యనా రాయణ 30వేల రూపాయలు బహుకరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ,ఎంపిటిసి ,డైరెక్టర్లు మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాలలోని యువకులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడంలో క్రికెట్ టోర్నమెంట్ దోహదపడుతుందని అన్నారు.

## ఆకులమైలారం రేషన్ డీలర్‌గా సునీతప్రభాకర్

**కందుకూరు, జనవరి 13, ప్రభాతవార్త:** చౌకదరల దుఖానాల నిర్వాహకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కందుకూరు పిఎసిఎస్ చేర్మెన్ డి చంద్రశేకర్, అకులమైలారం సర్పంచ్ గొరిగె కళమ్మరాజు లు సూచించారు. శనివారం అకులమైలారం గ్రామంలో రేషన్ షాపు నెంబర్ 20కి రేషన్‌డీలర్‌గా సూర సునీత ప్రభాకర్‌లు నియమితులైనారు. ఈ సందర్భంగా రేషన్‌షాపును ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతు గతంలో ఇక్కడ పనిచేసిన రేషన్‌డీలర్ అనమోని నారప్ప రాజీనామా చేయడంతో ఖాళీఏర్పడింది. సంవ త్సరాల కాలంగా పక్కగ్రామానికి చెందిన డీలర్ సరకులను పంపిణీ చేసేవారు. మేజర్ గ్రామపంచాయతీ అయిన అకులమైలారంలో విని యోగదారుల సంఖ్య అధికంగా ఉన్నదని స్థానికంగా రేషన్ డీలర్ లేకపోవడం వలన వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని స్తానిక ప్రజా ప్రతినిదులు అధికారుల దృష్టికి తీసుకు వెల్లడంతో గ్రామానికి చెందిన మహిళ అభ్యర్థికి ఈ బాధ్యతలు అప్ప గించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎడ్ల రాంరెడ్డి, మాజీ సర్పంచ్ డి నందీశ్వర్, మాజీ ఉపసర్పంచ్ పొన్నఅంజ య్య, జి రాజు, సురేష్, రాజేందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, వీరేష్, మహేందర్, శంకర్‌తిరుపతయ్య, గండికోట యాదయ్య, నరసింహ్మ, రావులజంగయ్య, అండేకార్‌సురేందర్,పాల్గొన్నారు.

## యువతపైనే దేశ భవిష్యత్తు

**నందిగామ, జనవరి 13, ప్రభాతవార్త :** యువతపైనే దేశభవిష్యత్తు ఆధారపడి ఉందనే సందేశమిచ్చిన స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత చదువుల తోపాటు క్రీడల్లో రాణించి సమాజానికి దేశానికి మంచి పేరు తేవాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి సూచించారు. శనివారం రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం అల్వాల, మగలిగూడ పొట్టోనిగూడ గ్రామాల్లో ఆయన క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలవల్ల యువకుల్లో స్నేహ సంబంధాలను పెంపొదించడంతోపాటు శారీరక మానసిక ఉల్లాసాన్ని ఇస్తుందన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రమశిక్షణక్రమశిక్షణతో మెలిగి బంగారు బాటలో పయణించాలన్నారు. మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## చైనా మంజా అమ్మితే కఠిన చర్యలు



చిన్నశంకరంపేటలో పతంగుల దుకాణాన్ని పరిశీలిస్తున్న గబ్బర్ సింగ్

**చిన్నశంకరంపేట,జనవరి 13,ప్రభాతవార్త:** చైనా మాంజ అమ్మితే చట్టపరమైన చర్యలు తిసుకుంటామని ఆటవిశాఖ బీట్ ఆఫీసర్ గబ్బర్‌సింగ్ తెలిపారు. శనివారం చిన్నశంకరంపేటలో పతంగుల దుకాణాలను తనిఖీ చేశారు. ప్రభుత్వం నిషేదించిన చైనా మంజా దారాన్ని అమ్మవద్దన్నారు. భవనాలపై గాలిపటాలను ఎగురవేసేటప్పుడు జాగ్రత్తలు వహించాలని, విద్యుత్తు, తీగలు ఉన్న చోట గాలిపటాలను ఎగురవేయరాదన్నారు.చైనా దారం చాలా ప్రమాదకరమన్నారు.

## నేడు కీజర్ యాపై క్రికెట్ గోల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్

### -హాజరవుతున్న మాజీ మంత్రి, ఎంపి

**జహీరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** ఈ నెల 14న పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలో కొనసాగుతున్న కిజర్ యాపై గోల్డ్ కప్ క్రికెట్ టౌర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌ను నిర్వహిస్తున్నారని టోర్నమెంట్ ప్రతినిధి రాములు నేత పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రాములు నేత మాట్లాడుతూ ముగింపు కార్యక్రమానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, జహీరా బాద్ ఎంపి బిబి పాటిల్, జహీరాబాద్, సంగారెడ్డి ఎమ్మెల్యేలు కొనింటి మాణిక్‌రావు, చింత ప్రభాకర్, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి, డిసిసిబి చైర్మన్ మల్కాపురం శివకుమార్, మా జీ టిఎస్ ఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్‌లు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

## బ్రహ్మకుమారీస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**చేవెళ్ల, జనవరి 13 ప్రభాతవార్త :** చేవెళ్ల మండల కేంద్రంలో బ్రహ్మ కుమారీస్ నూతన క్యాలెండర్‌ను కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి పామెన భీంభరత్ సతీమణి జ్యోతి భీంభరత్, చేవెళ్ల సర్పం చ్ శైలజా ఆగిరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో బ్రహ్మకుమారీస్ చేవెళ్ల మండల ఇంచార్జి బాల్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ నాయకురాలు సమతావెంకట్‌రెడ్డి, పార్టీ నాయకురాలు సరిత తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజా దారాలను విక్రయిస్తే చర్యలు

**చేవెళ్ల,జనవరి 13 ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగా సందర్భంగా పతంగుల దుకాణాదారులు చైనా మాంజా దారాలను విక్రయిస్తే చర్యలు తప్పవని పోలీసులు అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని దుకాణాల్లో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పతంగులు ఎగురవేసేటప్పుడు చైనా మాంజాదారా లను వినియోగించడం వల్ల పక్షులకు ప్రాణహానితో పాటు చిన్న పిల్లలకు ప్రమాదం సంభవిస్తుందన్నారు. పతంగులను ఎగురవేయడంలో సాధారణ దారాలను ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి పథకాలు అందుతాయి

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 13,(ప్రభాతవార్త):** కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాలచారి అన్నారు. శనివారం జిల్లెడు చౌదరిగూడ మం డలంలోని వీరన్నపేట, వనంపల్లి గ్రామాల్లో వికసిత్ భాతర్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభు త్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని అర్హులకు అందించేందుకు ప్రధాని నరేంద్రమోడి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే అనేక పథకాలను ప్రవేశ పెట్టి అమలు పరిచినట్లు ఆయన వివరించారు.బీజెపి మండల అధ్యక్షుడు బోయ కుర్మయ్య, మహేష్, చంద్రశేఖర్, హరీష్, నవీన్, గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### వినియోగదారులకు సంపూర్ణ అనుభవాన్ని అందిస్తుంది

శామిర్‌పేట జనవరి13,ప్రభాతవార్త : ఎంజి యాస్టర్ 2024 ఇండియా యొక్క అత్యాధునికమైన ఎస్‌యువిని దాని క్లాస్‌లో లాంచ్ చేసింది.కొత్త ఆస్టర్ 2024 అనేక అద్భుతమైన ఫీచర్లతో వస్తుంది.ముందు వరసలో వెంటీలేషన్ కలిగిన సీట్లు,వైర్‌లెస్ చార్జర్,వైర్‌లెస్ యాండ్రాయిడ్ ఆటో,ఆపిల్ కార్ ప్లే అదనపు భద్రత కోసం అదునాతన వినియోగదారు ఇంటర్‌ఫేస్‌తో అప్‌డేట్ చేయబడిన ఐఎస్ఎంఏఆర్ టి2.0 సంపూర్ణ డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తున్నట్లు వెల్లడించారు.

## ఎస్‌పీఎల్ సీజన్-4ను ప్రారంభించిన వైస్ ఎంపీపీ



ఎస్‌పీఎల్ సీజన్-4ను ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి

**కొల్చారం, జనవరి13 ప్రభాతవార్త:** సంగాయిపేట ప్రీమియర్ లీగ్ సీజన్-4 క్రికెట్ టౌర్నమెంట్ ప్రారంభోత్సవ వేడుకల్లో శనివారం మండల ప్రజా పరిషత్ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా యువకుల్లో ఉత్సాహాన్ని నింపుతూ మానసిక ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని పెంపొందించే దిశగా సంగాయిపేట గ్రామ యువకులు చేపడుతున్న ఈ క్రీడా ప్రోత్సాహానికి తాను సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నానన్నారు. యువకులంతా ఏకతాటి మీదకు వచ్చి రాజకీయంగా కూడా మార్పు తేవాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు దర్జి రాజు, బహుజన జాగృతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జి. యోహాన్, క్రికెట్ టీమ్‌ల కెప్టెన్లు తుడుం ప్రవీణ్, వడ్ల నందు, ఊరడి నర్సింలు, రియాజ్, తాజ్ హైమద్, శ్రావణ్, మల్లేష్‌గౌడ్, దీక్షిత్‌రెడ్డి, జగన్ నాయక్, రామ్‌రెడ్డి, అఖిల, మహేష్, మంగలి దుర్గేష్, తుంగని వెంకట్, తుడుం శ్రీకాంత్, అనూక్, అఖిల్, గిరి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## దత్తగిరిలో బిజెపి ఎమ్మెల్యే పూజలు



దత్తగిరిలో పూజలు చేస్తున్న కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

**ఝరాసంగం, జనవరి 13, ప్రభాతవార్త:** ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న మండలంలోని బర్దీపూర్ గ్రామంలోన శ్రీ దత్తగిరి ఆశ్రమాన్ని శనివారం కామారెడ్డి భిజెపి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి దర్శించుకున్నారు. ఆశ్రమానికి చేరుకున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిని ఆశ్రమ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలుకగా ఆశ్రమంలో జోతిర్లింగాలకు రుద్రాభిషేకం, మహా మంగళ హారతి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆశ్రమంలోని పంచ వృక్షాలను సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిని ఆశ్రమ పీఠాధిపతులు అవదూతగిరి మహారాజ్, సిద్దేశ్వర స్వామిలు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి ఆశీర్వచనలు చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్లికార్జున్, హరీష్ పాటిల్, వెంకటేశం కోట, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సెమీ ఫైనల్ విజేత జెబి శేఖాపూర్ జట్టు



మ్యాన్ ఆఫ్‌ద మ్యాచ్ అవార్డును అందచేస్తున్న వ్యాపార వేత్త అల్లాడి వీరేశం

**జహీరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** కిజర్ యాపై క్రికెట్ టౌర్నమెంట్ ఎల్లకేలకు తుది సమరానికి సైఅంటోంది. పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలో కొనసాగుతున్న క్రికెట్ టోర్నమెంట్‌ను పురష్కరించుకుని ఆదివారం ఫనల్ మ్యాచ్ కనసాగనుంది. ఫైనల్‌లో జెబీ శేకాపూర్, ధార సింగ్ సిసి ఎలెవన్ జట్లులు తలపడనున్నాయి. శనివారం జరిగిన సెమి ఫైనల్ మ్యాచ్‌లో ధారా సింగ్ ఇసి ఎలెవ్ సంగారెడ్డి జట్టు గ్రీన్ లెవల్ అచ్చంపేట జట్టుపై 84 పరుగుల తేడాలో ఘన విజయం సాధించింది. రెండవ సెమి ఫైనల్‌లో షేఖాపూర్ జేబి జట్టు సిసి ఎలెవన్ హైద్రాబాద్ జట్టుపై 67 పరుగుల తేడాలో విజయం సాధించి ఫైనల్‌కు చేరుకుంది. ఫైనల్ సెమి ఫైనల్‌లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచిన శేఖాపూర్ జట్టు క్రీడాకారుడికి ప్రముఖ వ్యాపార వేత్త అల్లాడి వీరేశం బహుమతిని అందచేశారు.

## ఘనంగా మెల్విన్ జోన్స్ జయంతి




మెల్విన్ జోన్స్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, జనవరి 13, ప్రభాతవార్త :** అంతర్జాతీయ లయన్స్ క్లబ్స్ ఫౌండర్ లయన్ మెల్విన్ జోన్స్ జయంతి వేడకులను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని నర్సాపూర్ చౌరస్తాలో గల అయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యక్షులు సామల సత్యనారాయణ, మాజీ గవర్నర్ లయన్ మామిడాల శ్రీనివాస్, హోమం కైలాసపతి, మాజీ అధ్యక్షులు సత్యానందం, లయన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి నుంచి వ్యక్తి అదృశ్యం

**సంగారెడ్డి టౌన్, జనవరి 13, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ఒక మగ వ్యక్తి అదృశ్యం అయినట్లు పట్టణ ఎస్ఐ పేర్కొన్నారు. ఎస్ఐ కథనం ప్రకారం... గుమ్మడిదల మండలం అన్నారం గ్రామానికి చెందిన తలరి సాయి కుమార్ (25) ఈ నెల 10వ తారీఖున ఫీట్స్ వ్యాధికి లోనవడంతో కుటుంబ సభ్యులు సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. ఆసుపత్రిలో చికిత్స అందుకుంటున్న తలరి సాయికుమార్ శనివారం ఉదయం 5 గంటల ప్రాంతంలో మూత్ర విసర్జనకని బయటకు వెళ్లి తిరిగి రాలేదన్నారు. సాయి కుమార్ కొరకు వేచి చూసినా ప్రయోజనం లేకపోవడంతో బంధువులు, సన్నిహితుల వద్ద ఆచూకి కోసం యత్నించి ప్రయోజనం లేకుండా పోవడంతో సాయికుమార్ సోదరి భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. అదృశ్యమైన వ్యక్తి ఆచూకి కానవస్తే పట్టణ పోలీసు ఠాణా 08455-276333 లేదా ఎస్ఐ 8712656718కు సమాచారం అందించాలని ఎస్ఐ సూచించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, జనవరి 13 (ప్రభాతవార్త):** మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన మల్లయ్య అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎంపిపి పాండుగౌడ్ శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఆయనతో పాటు కర్రోళ్ళ నర్సింలు, శ్రీగిరి పల్లి కృష్ణ, మొద్దు చంద్రం, దుబాషి బాలయ్య, మల్లయ్య, కర్రోళ్ళ మల్లేశం, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

# అయోధ్య రాముని అక్షింతల పంపిణీ



గజగట్లపల్లిలో రాములవారి అక్షింతలను ఊరెగిస్తున్న భక్తులు



అయోధ్య రామయ్య అక్షింతలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న దృశ్యం



అయోధ్య రామయ్య అక్షింతలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న దృశ్యం



అయోధ్య రామయ్య అక్షింతలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న దృశ్యం



గొల్లపల్లిలో రాముల వారి అక్షింతలను ఊరెగిస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట మండలంలో...**

**చిన్నశంకరంపేట, జనవరి 13, ప్రభాతవార్త:** మండల పరిధి గజగట్లపల్లిలో అయోధ్య రాముని పూజిత అక్షింతలను పంపిణీ చేశారు. శనివారం హనుమాన్ దేవాలయంలో రాముని అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి మీనా, రవిందర్, సాయిబాబ, సురేష్‌గౌడ్, శ్రీకాంత్, యాదగిరి, మల్లేష్, అశోక్‌లు పాల్గొన్నారు. అలాగే అంబాజీపేటలో కూడ రాముల వారి అక్షింతలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు.

**వెల్దుర్తి మండలంలో...**

**వెల్దుర్తి, జనవరి13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చర్లపల్లి గ్రామంలో శనివారం అయోధ్య రామయ్య అక్షింత లు ఇంటింటికీ వితరణ చేశారు. ముందుగా హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటికీ శ్రీరాముని అక్షింతలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి అశోక్‌రెడ్డి, నర్సింహారెడ్డి, మహిపాల్‌రెడ్డి, భక్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

**కొల్చారం మండలంలో..**

**కొల్చారం, జనవరి13 ప్రభాతవార్త:** అయోధ్య శ్రీరాములోరి అక్షింతలు మా ఊరికి రావడం మేము పూర్వజన్మలో చేసుకున్న పుణ్యమే అని మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామస్థులు సాయిని యాదగిరి, కొమ్ముల యాదాగౌడ్, చిట్యాల యాదయ్య, సాయిని సిద్ధిరాములు, గడ్డమీది నర్సింలు, పుల్లబోయిన దుర్గేష్, పట్లోరి అనిల్‌లు అన్నారు. శనివారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో అక్షింతలను ఉంచి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించి మేళ తాళాల నడుమ భక్తులు పుర వీధుల గుండా తిరుగుతూ రామ నామ సంకీర్తనలతో ఇంటింటికి వెళ్లి అయోధ్య అక్షింతలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోతంశెట్టి గ్రామం రామ నామ స్మరణతో మారుమ్రోగిందన్నారు. అయోధ్య అక్షింతలు రావడం నిజంగా గ్రామస్థులు పూర్వజన్మలో చేసుకున్న పుణ్యమణి వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, నర్సింలు, దుర్గేష్, సాయిని సిద్ధిరాములు, యాదాగౌడ్, గడ్డమీది నర్సింలు, చిట్యాల యాదయ్య, పట్లోరి అనిల్, గడ్డమీది శ్రీనివాస్, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

**నర్సాపూర్ మండలంలో...**

**నర్సాపూర్ రూరల్, జనవరి 13, ప్రభాతవార్త:** అయోధ్య రాముని అక్షింతలను మండల పరిధి గొల్లపల్లి గ్రామంలో ఇంటింటికి పంపిణీ చేశారు.

శనివరాం నాడు గ్రామంలోని ఆలయంలో అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉరేగింపుగా ఇంటింటికి పంపిణీ చేశారు.

## అన్నదానాలకు పెట్టింది పేరు సిద్దిపేట : ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, జనవరి 13, ప్రభాతవార్త:** దక్షిణ భారతం నుంచి అయోధ్యలో ఒకే లంగర్‌లో అన్నం పెట్టే అవకాశం రావడం సిద్దిపేట ప్రజల అదృష్టమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట పట్టణంలోని వెంకటేశ్వర అలయం వద్ద శనివారం అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి అధ్వర్యంలో అయోధ్యలో అన్న ప్రసాద వితరణ కోస సరుకులతో వెళ్లే వాహనాలను అయన ప్రారంభించి మాట్లాడారు. అన్నదానం అధ్యం వేసింది సిద్దిపేట అని అధ్యాత్మికతకు నెలవైందన్నారు. ఎన్నో వినూత్న కార్యక్రమాలకు నాంది పలికింది సిద్దిపేట అన్నారు. అన్ని దానాల్లో కంటే అన్నదానం గొప్పదన్నారు. సిద్దిపేట పట్టణం అన్ని రంగాల్లో దేశానికే అదర్శంగా నిలుస్తుందన్నారు. మాటల్లో కాదు చేతల్లో సిద్దిపేట ప్రతిష్ట ఎల్లలు దాటిందన్నారు. మంచు కొండల్లో అన్నం పెట్టి కడుపు నింపుతున్న ఘనత సిద్దిపేటదేనని తెలిపారు. అన్నదానాలకు పెట్టింది పేరు సిద్దిపేట అన్నారు. హిందు ధర్మ రక్షణకు అమర్‌నాథ్ సేవా సమితి కృషి చేస్తుందన్నారు. దైవ భక్తి కన్నా గొప్ప సేవ మరొకటి లేదన్నారు. అయోధ్య శ్రీరాముని సన్నిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఇక్కడి ప్రజల పూర్వ జన్మ సుకృతం అన్నారు. కార్యక్రమంలో అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి ప్రతినిధులు చీకోటి మధుసూదన్, ఉప్పత భూపతి, కాచం కాశీనాథ్, పూజల చిన్నా తదితరులు పాల్గొన్నారు.

**జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు నెలవుగా సిద్దిపేట**

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**

సిద్దిపేట జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు నెలవుగా నిలుస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట ఇందూర్ కాలేజీ మైదానంలో శనివారం నేషనల్ టార్గెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలను అయన ప్రారంభించి మాట్లాడారు. సిద్దిపేట అన్ని క్రీడలకు వేదిక మారిందన్నారు. 15 రాష్ట్రాల నుంచి సిద్దిపేటలో టార్గెట్ బాల్ పోటీలు జరగడం సంతోషంగా ఉందన్నారు. టార్గెట్ బాల్ అసోసియేషన్ అధ్వర్యంలో సిద్దిపేటలో మొదటి యూత్ ఫెస్టివల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఇందూర్ కాలేజీ సిబ్బంది, బిఅర్ఎస్ శ్రేణులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.




అయోధ్యలో అన్న ప్రసాద వితరణ కోసం సరుకులతో వెళ్లే వాహనాలను ప్రారంభిస్తున్న హరీష్‌రావు

## ఆరు గ్యారెంటీలను అర్హులైన ప్రతి నిరుపేదకు అందిస్తాం

**-17 పార్లమెంటు స్థానాలను కైవసం చేసుకుంటాం**

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు : చంద్రం, రాజు**



విలేకరులతో మాట్లాడుతున్న టీపీసీసీ సభ్యులు దరిపల్లి చంద్రం, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకులు రాజు

**సిద్దిపేట రూరల్, జనవరి 13, ప్రభాతవార్త :** రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 17 స్థానాలకు కైవసం చేసుకుంటుందని టీపీసీసీ సభ్యులు దరిపల్లి చంద్రం, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కో-అర్డినేటర్ దాసరి రాజులు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మెదక్ ఉమ్మడి జిల్లాలోని రెండు పార్లమెంటు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసేలా సైనికుల్లా పని చేస్తామన్నారు. బిఅర్ఎస్ నాయకులు అధికారం కోల్పోవడంతో మతిభ్రమించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు అధికారం కోల్పోవడంతో జీర్ణించుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు అరోపణలు, విమర్శలు చేస్తూ బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని అయన మాటలు నమ్మె పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన అరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేసి తీరుతుందన్నారు. అర్హులైన ప్రతి నిరుపేదకు అరు గ్యారెంటీల పథకాలు అందే వరకు కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. సమావేశంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు కొండలవాడి సతీష్, బడికోల్ రాకేష్ యాదవ్, మొగిలి రాకేష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి : ఎమ్మెల్యే సునీతారెడ్డి

**నర్సాపూర్, జనవరి 13.ప్రభాతవార్త:** యువత క్రీడా స్పూర్తితో ముందుకు సాగాలని అదేవిదంగా క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. శనివారం నర్సాపూర్ సుల్తానా క్రికెట్ అసోసియేషన్ అధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే సునీతారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని బ్యాటింగ్ చేసి ఈ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ క్రీడలు ఆడటం ద్వార శరీరక ధృడత్వం కలిగి మానసికోల్లా సంతో ఉండి ఆరోగ్యవ ంతులవుతారని తెలిపారు. యువకులు క్రీడా స్పూర్తితో ముందుకు సాగి క్రీడల్లో రాణించాలన్నారు. ఈ క్రీడల ద్వార ఒకరి మధ్య ఒకరికి స్నేహ బావం ఏర్పడుతుందన్నారు. కాగా ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో క్రీడాకారులు అందరు కలిసి మెలిసి స్నేహ బావంతోఉండి ఈ టోర్నమెంట్ ను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సునీతారెడ్డి సూచించారు. ఈకార్యక్రమంలోమున్సిఫల్ ఇంచార్జీ చైర్మన్ ఎండి నహిమొద్దీన్, జడ్పిటిసీ బాబ్యానాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కౌన్సిలర్ అశోక్‌గౌడ్, కౌన్సిలర్ రాంచందర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు పంబళ్ళ బిక్షపతి, నాయకులు సత్యంగౌడ్, కుమ్మరి నాగేశ్, కృపాచారి, ఆంజనేయులుగౌడ్, జ్ఞానేశ్వర్ గుప్త, నాగరాజుగౌడ్, ఉమ్లానాయక్ పాల్గొన్నారు.



నర్సాపూర్‌లో సుల్తాన్ క్రికెట్ అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌లో ఎమ్మెల్యే సునీతారెడ్డి బ్యాటింగ్ చేసి ప్రారంబిస్తున్న దృశ్యం

## క్రీడల ద్వారా స్నేహపూర్వక వాతావరణం

**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**

**-రుద్రారం ప్రీమియర్ లీగ్ ప్రారంభం**



క్రికెట్ ఆడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు, జనవరి 13, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతల్లో ఏర్పాటు చేసే క్రీడా పోటీల ద్వారా స్నేహపూర్వక వాతవరణం వెల్లివిరుస్తుందని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామంలో ఏర్పాటు చేసిన రుద్రారం ప్రీమియర్ లీగ్ సీజన్ 4 క్రికెట్ పోటీలను శనివారం ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గ వ్యాప్తంగా క్రీడలను ప్రోత్సహించడంతో పాటు క్రీడాకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి సుధీర్‌రెడ్డి, ఎంపీటీసీలు మన్నే రాజు, హరిప్రసాద్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆగివున్న లారీని ఢీకొట్టిన మరో లారీ

**-క్లీనర్ మృతి**

**ములుగు, జనవరి 13 (ప్రభాతవార్త):** ఆగివున్న లారీని మరో లారీ వెనుక నుండి ఢీకొట్టడంతో క్లీనర్ మృతి చెందిన సంఘటన వంటిమామిడి రాజీవ్‌రహదారిపై శనివారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. ములుగు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం బీహార్ రాష్ట్రానికి చెందిన సిజి14 ఎంకె6150 నెంబర్ గల లారీ రాయపూర్ నుండి హైద్రాబాద్ వైపు వెళ్తుండగా శనివారం తెల్లవారుజామున 3.45 గంటలకు ములుగు మండలం వంటిమామిడి కూరగాయల మార్కెట్ ఎదురుగా రాజీవ్‌రహదారిపైకి రాగానే ఆగిఉన్న లారీని వెనుక నుండి ఢీకొంది. దీంతో లారీ నుజ్జునుజ్జు కావడంతో లారీలో ఉన్న రాజన్‌బంధు గ్రామం గిదాపూర్ మండలం జాములు జిల్లాకు చెందిన లారీ క్లీనర్ పింటూకుమార్(19) అందులో ఇరుక్కుపోయి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు జెసిబి సహాయంతో రెండు గంటల పాటు శ్రమించి లారీలో ఇరుక్కుపోయిన పింటూకుమార్ మృతదేహాన్ని బయటకు తీశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు



సంఘటనా స్థలంలో పంచనామా నిర్వహిస్తున్న ఎస్ఐ విజయ్‌కుమార్

## కేంద్ర ప్రభుత్వ పథకాల సద్వినియోగంతోనే ప్రగతి



వికసిత్ భారత్ కార్యక్రమంలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**వర్గల్, జనవరి 13 (ప్రభాతవార్త):** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటే ప్రగతి సాధించవచ్చని ఏపిజివిబి మేనేజర్ ఎం.నర్సింలు, గౌరారం గ్రామ సర్పంచ్ భోంరెడ్డి వినోద నర్సింహ్మారెడ్డిలు పేర్కొన్నారు. వర్గల్ మండలం గౌరారం గ్రామంలో శనివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ ముద్రించిన క్యాలెండర్లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన ముద్ర లోన్‌లు, ఆవాస్ యోజన, పిఎం కిసాన్ సమాన్ నిధి, ఆరోగ్య సేవలు, గ్యాస్ ఉజ్వల్ యోజన తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మఠం మహిపాల్‌యాదవ్, మహిళా సంఘం సిసి కె.పద్మలత, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, బిజెవైఎం ఉపాధ్యక్షుడు ఎల్కంటి మధుసూదన్‌రెడ్డి, బిజెపి బూత్ అధ్యక్షుడు పూదరి ప్రశాంత్‌గౌడ్, వార్డు మెంబర్లు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోహిత్‌ను కలిసిన మండల సర్పంచ్‌లు



ఎమ్మెల్యే రోహిత్ రావును కలిసిన మండల సర్పంచులు

**చిన్నశంకరంపేట, జనవరి 13, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండల సర్పంచులు మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మంచాల లక్ష్మణ్, దయానంద్ యాదవ్, బిక్షపతిగౌడ్, నర్సయ్య, శ్రీలతస్వామిరాజ్, పడాల రమాదేవి శ్రీనివాస్, బందెల జ్యోతి ప్రభాకర్ ఏఎంసి చైర్మన్ మాజీ గంగా నరేందర్, నాయకులు గోపాల్‌రెడ్డి, యాదవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ గోదా రంగనాథస్వామి కల్యాణం



శ్రీ గోదా రంగనాయకస్వామిని దర్శించుకుంటున్న ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్ టౌన్, జనవరి 13 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం దిలాల్‌పూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయంలో శనివారం శ్రీ గోదా రంగనాథస్వామి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి హాజరై స్వామివారలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, రఘుపతి రెడ్డి, సంతోష్‌రెడ్డి, లచ్చిరెడ్డి, రాజేశంతో పాటు భక్తులు పాల్గొన్నారు.

## స్క్వాష్ పిటీషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

**గజ్వేల్, జనవరి 13 (ప్రభాతవార్త):** వక్ఫ్‌బోర్డు భూమిని ఆక్రమించిన వారిపై గతంలో కేసు నమోదు చేయగా అట్టి విషయంపై ఆక్రమణదారులు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా వారు వేసిన స్క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసినట్లు ఫిర్యాదుదారుడు మహ్మద్ వాహిద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డు భూములను ఆక్రమిస్తున్నట్లు గజ్వేల్ పట్టణానికి చెందిన రాజు, శ్రీనివాస్‌రెడ్డి, బాలస్వామిలపై గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని, అట్టి ఫిర్యాదు అందుకున్న గజ్వేల్ సిఐ జాన్‌రెడ్డి కేసు నమోదు చేశారన్నారు. వెంకటేశ్వరస్వామి దేవాలయం సమీపంలో 332 సర్వే నెంబర్‌లోని వక్ఫ్ భూమి ఆక్రమణకు గురవుతుందని మహ్మద్ వాహిద్ గతంలో ఫిర్యాదు చేశారు. ఇట్టి విషయంపై గంగుమల్ల శ్రీనివాస్‌రెడ్డి, గుంటుకు రాజు, బాలస్వామిలు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. వారికి ఉన్నత న్యాయస్థానంలో చుక్కెదురైనట్లు వాహిద్ తెలిపారు.

## పటాన్‌చెరు ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి

**పటాన్‌చెరు, జనవరి 13, ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని సొంత ఊర్లకు వెళ్లే పటాన్‌చెరు మండల ప్రజలకు పోలీసులు కీలక సూచనలు చేశారు. ఊర్లకు వేళ్లే ప్రజలకు విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా తమకు తెలిసిన వారి వద్ద కానీ బ్యాంకుల్లో కానీ భద్రంగా ఉంచాలని అన్నారు. అలాగే ప్రయాణించే సమయంలో మీయొక్క వస్తువులను మీరే జాగ్రత్తగా కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా కొత్తవారు అనుమానస్పదంగా కనిపిస్తే 100 నెంబరుకు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ పండుగను పటాన్‌చెరు ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని, పండుగ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## రైతునేస్తం పథకం కింద ఎనిమిది లక్షల రుణం మంజూరు



రైతు నేస్తం పథకం కింద చెక్కును అందిస్తున్న పిఏసిఎస్ చైర్మెన్ బాదె చంద్రం

**రామాయంపేట, జనవరి 13, ప్రభాతవార్త :**
రైతునేస్తం పథకం కింద ఒక రైతు కుటుంబానికి పిఏసిఎస్ ఆధ్వర్యంలో 8 లక్షల రూపాయలను మంజూరు చేశారు. వివరాలకు వెళ్తే...రామాయంపేట సహకార సంఘం నుండి కోమటిపల్లి గ్రామానికి చెందిన యేసుగారి పుష్పాంజలికి రైతునేస్తం క్రింద 8లక్షల రూపాయల చెక్కును సంఘం చైర్మెన్ బాదె చంద్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో అన్ని రకాల దీర్ఘకాలిక రుణాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సీఈవో పుట్టి నర్సింలు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## మేమున్నామంటూ ముందుకు వచ్చిన రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు

**రామాయంపేట, జనవరి 13, ప్రభాతవార్త :**
బ్రతుకు బండి మోయలేక, బ్రతుకు భారమైన భారతి కుటుంబానికి ఇండియన్ రెడ్‌క్రాస్‌సొసైటీ మెదక్ శాఖ సభ్యులు ముందుకు వచ్చి 13 వేల రూపాయల ఆర్థిక సహాయ సహకారాన్ని అందించారు. విధి వక్రీకరించి, ప్రమాదవశాత్తు చనిపోయిన భర్త, కొడుకుల మరణం భారతి కుటుంబాన్ని కృంగదీయగా భవిష్యత్తులో అండగా ఉంటాడనుకున్న యువకుడైన కొడుకుకు కరెంటు షాక్ తగలడంతో కుడి చేతిని పూర్తిగా తీసివేయగా, ఎడమ చేతికి పాక్షికంగా తీసివేయడం జరిగింది. రామాయంపేట పట్టణంలోని దుర్గమ్మ బస్తీకి చెందిన భారతి కుటుంబం ఎదుర్కొంటున్న దయనీయ స్థితి గురించి ఇటీవల పత్రికలలో, మరియు లోకల్ ఎలక్ట్రానిక్ ఛానల్‌లో వచ్చిన కథనం చూసి మెదక్ జిల్లా రెడ్‌క్రాస్ గౌరవ అధ్యక్షుడు, జిల్లా కలెక్టర్ రాజర్షిషా చలించి పోయారు. ఆయన ఆదేశానుసారం 13 వేలను డబ్బుల రూపేనా సహాయం అందించి, ఇంకా పూర్తిగా తీసేసని కుడిచేతిని కూడా హైదరాబాద్‌లోని రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ వారి సహకారంతో పెట్టించడానికి కృషి చేస్తుందని మెదక్ జిల్లా రెడ్‌క్రాస్ చైర్మెన్ లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి భారతి కుటుంబానికి భరోసా ఇచ్చారు. అనంతరం రాష్ట్ర శాఖ మేనేజ్‌మెంట్ సభ్యులు సింగం శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ హైదరాబాద్‌లోని తమ రాష్ట్ర శాఖ తరపున కూడా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో జనగామ ఆర్డీవో సింగం శ్రీనివాస్‌రావు, మెదక్ రెడ్‌క్రాస్ శాఖ ఉపాధ్యక్షులు పి. లక్ష్మణ్ యాదవ్, కార్యదర్శి టి.సుభాష్‌చంద్రబోస్, కోశాధికారి డి.జి.శ్రీనివాస్ శర్మ, మేనేజ్‌మెంట్ సభ్యులు దేమె యాదగిరి, వి. దామోదర్‌రావు, సతీష్‌రావు, హనుమకొండ శ్రీకాంత్ శర్మ, శ్రీశైలం, దోమ మరియమ్మ, తాడి డేవిడ్, సాంగని యాదగిరి, ఎస్.కె. హైమద్‌లు పాల్గొన్నారు. విద్యుత్ ఘాతంతో కుడిచేతిని కోల్పోయిన సందీప్‌కు భవిష్యత్తులో మెదక్ రెడ్‌క్రాస్ శాఖ పక్షాన తోడుగా ఉంటామని వారు ధైర్యం ఇచ్చారు.

## నవజీవన్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గం ఎన్నిక



నవజీవన్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గ దృశ్యం

**సిద్దిపేట రూరల్, జనవరి 13, ప్రభాతవార్త :**
సిద్దిపేట జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాపుజగ్జీవన్‌రామ్(బిజెఆర్) భవనంలో శనివారం నవజీవన్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మెలుగు బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా కర్రె స్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోశాధికారిగా ఎ.నవీన్, ఉపాధ్యక్షులుగా కె.గంగాధర్, కె.రవి, గౌరవాధ్యక్షులుగా పుట్ల బద్దిరాజు, పి.రాజయ్య, కార్యదర్శులుగా డి.లింగం, ఎం.యాదయ్య, కార్యవర్గ సభ్యులుగా పి.మల్లేశం, ఎం.పరశురాములులను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులు బాలరాజు, స్వామిలు మాట్లాడుతూ మహనీయులైన మహాత్మాజ్యోతిభాపూలే, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, బాపుజగ్జీవన్‌రామ్‌ల ఆశయాలను, న్యూస్ ఆశయాలను సాధించడానికి కృషి చేస్తామన్నారు. న్యూస్ ప్రతిభ అవార్డు అందజేయడానికి కృషి చేయడంతో పాటు సామాజిక కార్యక్రమాల నిర్వహణలో ముందుంటమన్నారు. నవజీవన్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక, మాజీ అధ్యక్షులు చంద్లాపురం కనకయ్య తదితరులు మాట్లాడారు.

## సంక్షేమ హాస్టల్లో డైట్ బిల్లులను వెంటనే చెల్లించాలి

**-జిల్లా టిఎన్జీవోస్ అధ్యక్ష, కార్యదర్శులు పరమేశ్వర్, విక్రంరెడ్డిలు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
సంక్షేమ హాస్టల్లో డైట్ బిల్లులను వెంటనే చెల్లించాలని జిల్లా టిఎన్జీవోస్ అధ్యక్ష, కార్యదర్శులు గ్యాదరి పరమేశ్వర్, కొమాండ్ల విక్రంరెడ్డిలు డిమాండ్ చేశారు. వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం జిల్లా సర్వసభ్య సమావేశం వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం నూతన సంవత్సర టేబుల్ క్యాలెండర్‌ను జిల్లా కేంద్రంలోని టిఎన్జీవోస్ భవనంలో శనివారం అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత అరు నెలల నుంచి డైట్ చార్జీలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే డైట్ చార్జీలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డైట్ చార్జీలు విడుదల చేయకపోవడంతో హాస్టల్ వార్డెన్లు తీవ్ర ఒత్తిడికి గురై పిల్లలకు భోజనాలు పెట్టే పరిస్థితి నెలకొందన్నారు. హాస్టల్ వార్డెన్లు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కార్యవర్గం దృష్టికి అలాగే మంత్రుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. హాస్టల్ వార్డెన్లకు అత్యవసర విభాగంలో ఉన్నందున ఎన్నికల విధులు ఇవ్వొద్దని ఎన్నికల విధుల నుంచి తప్పించాలని హాస్టల్ వార్డెన్ల జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, కార్యదర్శి రాజులు కోరారు. కార్యక్రమంలో టిఎన్జీవోస్, సంక్షేమ అధికారులు సురేందర్‌రెడ్డి, సామల సత్యనారాయణ, ఎస్.రాజు, ఎం.డి.నదీమ్, బండారి గణేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



టేబుల్ క్యాలెండర్ అవిష్కరిస్తున్న టిఎన్జీవోస్ నాయకులు

# ఘనంగా ఆయోధ్య లోకాభిరాముని అక్షింతల వితరణ మహోత్సవం

**-ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే**
**-కార్యక్రమంలో పాల్గొన్న రంగంపేట పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతీ**

**కౌడిపల్లి, జనవరి 13, ప్రభాతవార్త:**
కౌడిపల్లి మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం నాడు ఆయోధ్య లోకాభిరాముని ఆశీర్వాద ఆక్షింతల వితరణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కౌడిపల్లిలో మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రంగంపేట పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద స్వామి సరస్వతీలు, వెల్మకన్నె గ్రామంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఖాజీపేట రాజేందర్, రాజీపేట గ్రామంలో గంగరాంగౌడు, మెహన్ గౌడ్‌లు ఆమోధ్య ఆక్షింతల వితరణ కార్యక్రమాన్ని భక్తుల భజన, డిజేలలో శ్రీ రామ నామస్మరణలతో అత్యాంత్య వైభవంగా ప్రారంభించి, గ్రామ పూర వీధుల గుండా భారీ ర్యాలీ ద్వారా భక్తులకు ఆంక్షితలను పంపిణి చేశారు. ఈ నెల 22వ తేదీన ఆయోధ్య నగరంలో శ్రీ లోకాభిరాముని ప్రాణ ప్రతిష్ట నిర్వహణ శుభసందర్భంగా పంపించిన ఆశీర్వాద ఆక్షింతలకు కౌడిపల్లిలోని శ్రీ అభయ రామాలయంలో ఆలయ పూజారి ఫణింద్ర శర్మ వేద మంత్రాల నడుమ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి చేతుల మీదు ప్రత్యేక పూజల జరిపించిన తర్వాత గ్రామ నడిబోడ్డున గల శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో గ్రామ పూరోహితులు కోలచల రాజేశ్వర్ శర్మ, కోలచల సృజన్ శర్మ, సుమన్ శర్మల వేద మంత్రాలతో ఆక్షింతలకు ప్రత్యేక పూజలు జరిపించి, రంగంపేట పీఠాధిపతి శ్రీ మాధవానంద స్వామి చేతుల మీదుగా వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కౌడిపల్లి మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు చిలుముల వెంకటేశ్వర్లు రెడ్డి, మాజీ ఎంపిపి చిలుముల పద్మ నరిసింహ్మారెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు చిలుముల సుహాసినిరెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సార రామాగౌడు, మాజీ సిడిసి చైర్మెన్ చిలుముల దుర్గా రెడ్డిల ఆధ్వర్యంలో గ్రామంలోని భక్తులకు ఆయోధ్య ఆక్షింతలను పంపిణి చేశారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి శ్రీ రామ నామ స్మరణతో వీధుల గుండా తిరుగుతు భక్తుల ఇంటి ముంగిటకు రాగానే మంగళ హారతులిచ్చి, సాగరంగా స్వాగతం పల్కి, ఆక్షింతలను స్వీకరిస్తున్న కార్యక్రమం పెద్ద పండుగ వాతావరణం ఏర్పాడింది. ఈ కార్యాక్రమకంలో వీరి తోపాటు ఎంపిటీసి మంజుల శివాంజనేయలు, చిలిపిచెడ్ మాజీ ఎంపిటీసి శేషా సాయిరెడ్డి, మహమ్మద్‌నగర్ సొసైటీ సిఈఓ దుర్గయ్య గౌడు, జిల్లా ఆర్యవైశ్య సంఘ నాయకులు కౌడ శ్రీనివాస్ గుప్త, కౌడిపల్లి ముదిరాజ్ సంఘ అధ్యక్షులు భుజిరంపేట మల్లేశం, శ్రీ అభయ రామాలయ కమీటి సభ్యులు డా. పురుషోత్తం, దర్జి చంద్రం, జగన్, ఉడుత రాజు, గోల్ల మాణిక్య శ్రీనివాస్ యాదవ్, గోల్ల గోపాల్ యాదవ్, భక్తులు బాన్సువాడ ప్రతాప్‌రెడ్డి, రమదేవి, మట్ట నీరజ బుచ్చిరెడ్డి, నవీన్, మంగళపర్తి శ్రీకాంత్, ఆవుసుల బ్రహ్మచారి, హరి ఓం, రాజేశ్వర్ సాగర్, పొన్నం మహావీర్ గౌడ్, ఉడుత మురళిగుప్త, సంధ్యగల్ల క్రిష్ణ, డాక్టర్ దుర్గేష్, డాక్టర్ రవి, ఓబలాషి మల్లికార్జున్ గౌడు, గౌడిచర్ల పాండు, భక్తులు పాల్గొన్నారు.



కౌడిపల్లి శ్రీ అభయ రామాలయంలో ఆయోధ్య శ్రీ రాముని అక్షింతలకు ప్రత్యేక పూజల నిర్వహించిన వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి

# జహీరాబాద్ పార్లమెంట్ సీటు బిజెపిదే

**-సమావేశంలో బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి**



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

**జహీరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:**
జహీరాబాద్ పార్లమెంట్ సీటుపై భారతీయ జనతా పార్టీ జండా ఎగరడం తధ్యమని జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి ఇంచార్జి, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని అతిథి హోటల్‌లో బిజెపి జహీరాబాద్ పార్లమెంట్ సన్నాహక సమావేశం నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డి అధ్యక్షతన జరగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. 10 సంవత్సరాల కేంద్ర పాలనలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగినట్లు గుర్తు చేశారు. బిజెపి 5వందల ఎండ్ల సమస్యను పరిష్కరించి రామమందిరాన్ని నిర్మాణం చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. భారత దేశం సుభిక్షంగా, ప్రశాంతంగా ఉండేందుకు కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఉండాల్సిన అవసరం ఉందని పలు ఉదాహరణలు ఉదహరించారు. కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ ప్రభర బద్దం మైపాల్‌రెడ్డి, వరంగల్ ఇంచార్జి మురళీధర్ గౌడ్, జహీరాబాద్ పార్లమెంట్ కన్వీనర్ రవికుమార్ గౌడ్, రాష్ట్ర నాయకులు యం జైపాల్‌రెడ్డి, నాయకులు సుభాష్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగనానథ్, అసెంబ్లి కన్వీనర్ జనార్ధన్‌రెడ్డి, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా పదాధికారులు, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన రాజనరేందర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
సిద్దిపేట గులాబీ కోట నుంచి సీనియర్ బిఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకొని బోణికొట్టారు. సిద్దిపేట పట్టణానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు మంతెన రాజనరేందర్ సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ అధ్వర్యంలో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ సమక్షంలో శనివారం హైదారాబాద్‌లో ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. దీంతో మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ రాజనరేందర్‌కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ మాట్లాడుతూ సిద్దిపేట పట్టణంతో పాటు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి పార్టీ శ్రేణులు సైనికుల్లా పని చేయాలన్నారు. సిద్దిపేట నియోజకవర్గానికి పార్టీ పరంగా ప్రభుత్వ పరంగా తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బొమ్మల యాదగిరి, కిష్టారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు. ఇది ఇలా ఉండగా సంక్రాంతి తర్వాత సిద్దిపేట పట్టణ మున్సిపల్‌లో పలువురు కౌన్సిలర్లు బిఆర్ఎస్‌కు రాజీనామాలు చేసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది.



బిఆర్ఎస్ నుంచి మంత్రి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్న మంతెన రాజనరేందర్

# నేటి నుంచి పాత పంటల జాతర

**-డిడిఎస్ జాయింట్ డైరెక్టర్ గిరిధర్ బాబు**



విలేఖరులకు పాత పంటల జాతర వివరాలను వివరిస్తున్న డిడిఎస్ జాయింట్ డైరెక్టర్ గిరిధర్ బాబు

**జహీరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:**
ఈ నెల 14వ తారీఖు నుంచి ఫిబ్రవరి 12వ తేదీ వరకు దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వరనయంలో పాత పంటల జాతరను నిర్వహిస్తున్నట్లు డిడిఎస్ జాయింట్ డైరెక్టర్ గిరిధర్ బాబు తెలిపారు. శనివారం పట్టణంలోని డిడిఎస్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డిడిఎస్ జాయింట్ డైరెక్టర్ గిరిధర్ బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలోని జాడిమల్కాపూర్‌లో ఆదివారం ఉదయం 11 గంటలకు పాత పంటల జాతరను ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెంటర్ ఫర్ వరల్డ్ సాలిడారిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వాసుకు బిలవాడి, యూనోస్కో ప్రతినిధి డాక్టర్ కందన్ మాలిక్, డాక్టర్ అపర్ణ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్‌లు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 12వ తారీఖు వరకు నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని గ్రామాల్లో ప్రతి సంవత్సరం లాగే పాత పంటల జాతరను నిర్వహించి ఝరాసంఘం మండలంలోని మాచ్‌నూర్‌లో జాతర ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిడిఎస్ జాయింట్ డైరెక్టర్ గిరిధర్ బాబు వివరించారు. కార్యక్రమంలో డిడిఎస్ మహిళా సంఘాల ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ డబుల్‌లో ముసుగు దొంగలు

**ఉస్నాబాద్,జనవరి13,ప్రభాతవార్త**
హుస్నాబాద్ పట్టణంలోని మహ్మదాపూర్ రహదారివైపు గల డబుల్‌బెడ్‌రూం ఇళ్ళలో శుక్రకవారం రాత్రి 1గంటకు ముసుగు ధరించిన గుర్తు తెలియని దొంగలు పడినట్లు సమాచారం.ప్రత్యక్షసాక్షుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.అర్ధరాత్రి ఒంటిగంటకు డబుల్‌ఇళ్ళ ప్రాంతానికి వచ్చిన గుర్తు తెలియని దొంగలు ఇంటి కిటికీల తలుపులు బద్దలు కొట్టినట్లు సమాచారం.అదే ప్రాంతంలో ఇంటి కూలీ శాంతిలాల్‌ను సైతం బెదిరించి ఐదువేల రూపాయల నగదును దోచుకువెళ్ళినట్లు తెలిసింది,దొంగలు దాదాపు ఏడుగురికి వరకు ఉంటారని శాంతిలాల్ చెబున్నారు.వారు ఇనుపరాడ్లు పట్టుకుని వారు ఏం కనిపించకుండా మాస్కులు ధరించి ఉన్నారని చెబుతున్నారు.కాలనీవాసులు తమకు ఈ ప్రాంతంలో నివసించడం ఇబ్బందిగా ఉందని రాత్రి వేళల్లో పాములు,ఎలుగుబంట్లు సంచరిస్తుడంటతో భయాందోళనకు గురవుతున్నట్లు చెబుతూ మా వీధిలో చీకటి కమ్ముకున్నపుడు వీధిదీపాలతో పాటు సిసి కెమెరాలు అమర్చాలని వారు కోరుతున్నారు.

## ఠాణాను సందర్శించిన సిఐ

**నాగల్‌గిద్ద, జనవరి 13, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన నాగల్‌గిద్దలోని పోలీసు ఠాణాను శనివారం నారాయణఖేడ్ సిఐ శ్రీనివాస్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు ఠాణాలోని రికార్డులను సిఐ పరిశీలించి పోలీసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా సిఐ శ్రీనివాస్‌రెడ్డి స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ మండలంలో ఎక్కడైన పేకాట ఆడితే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సిద్దిరాములు పాల్గొన్నారు.



పోలీసు ఠాణాలో రికార్డులను పరిశీలిస్తున్న సిఐ శ్రీనివాస్‌రెడ్డి

## ఎంపి బిబి పాటిల్‌ను కలిసిన భారత జాగృతి బాధ్యులు



ఎంపి బిబి పాటిల్‌ను కలిసిన భారత జాగృతి జిల్లా యువజన అధ్యక్షులు

**నాగల్‌గిద్ద, జనవరి 13, ప్రభాతవార్త:**
జహీరాబాద్ ఎంపి బిబి పాటిల్‌ను శనివారం భారత జాగృతి సంగారెడ్డి జిల్లా యువజన అధ్యక్షులు అరుణ్ రాజ్ శేరికార్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ నెల 22వ తారీఖున మండలంలోని మోర్గి గ్రామంలోని శ్రీరామ మందిరంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు ఎంపి బిబి పాటిల్ సహాయ సహకారాలు అందిస్తామన్నారన్నారు. కార్యక్రమంలో జాగృతి బాధ్యులు శివరాజ్, అశోక్, కిరణ్ కుమార్, వినోద్ జాగృతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోదా రంగనాయకస్వామి కళ్యాణం



శ్రీ గోదా రంగనాయకస్వామి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

**వర్గల్, జనవరి 13 (ప్రభాతవార్త):** వర్గల్ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ్మాస్వామి దేవాలయంలో శనివారం శ్రీ గోదా రంగనాయకస్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణం ఆలయ కార్యనిర్వహణాధికారి అన్నపూర్ణ నేతృత్వంలో హీరాబాయమ్మ తోటలో అత్యంత వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ మాట్లాడుతూ కళ్యాణాన్ని తిలకించడానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## నారదాసు ఈశ్వర్‌కు అరుదైన గుర్తింపు

**-జాతీయ గణతంత్ర వేడుకలకు ప్రభుత్వ ఆహ్వానం**



ఒక కార్యక్రమంలో మాట్లాడుతున్న నారదాసు ఈశ్వర్ (ఫైల్‌ఫోటో)

**అక్కన్నపేట,జనవరి13,ప్రభాతవార్త**
అక్కన్నపేట మండల కేంద్రానికి చెందిన రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధి నారదాసు ఈశ్వర్‌కు అరుదైన గుర్తింపు లభించింది.వివరాల్లోకి వెళ్తే ఈనెల 26 దేశ రాజధాని ఢిల్లీ ఎర్రకోటపై ప్రభుత్వం నిర్వహించనున్న గణతంత్ర వేడుకలకు తెలంగాణ రాష్ట్రంలో వివిధ రంగాలలో కృషి చేస్తున్న పలువురిని ప్రభుత్వం ఎంపిక చేసింది.ఈ నేపధ్యంలో నారదాసు ఈశ్వర్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రకృతి పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో వ్యవసాయ రంగంతో పాటు మత్స్యకార,రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటులలో విశేషంగా కృషి చేస్తున్న తరుణంలో ఆయన సేవలు గుర్తించిన కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ద్వార ఢిల్లీలో జరిగే గణతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరుకావాలని ఆహ్వానం అందించింది.ఈ వేడుకలకు హాజరయ్యే అరుదైన అవకాశం లభించడం పట్ల ఈశ్వర్‌తో పాటు అక్కన్నపేట మండల ప్రజలు,ప్రజాప్రతినిధులు,అధికారులు హర్షం వ్యక్తం చేస్తూ ఈశ్వర్‌కు అభినందనలు తెలుపుతున్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గ కన్వీనర్‌గా శ్రీనివాస్



నియామక పత్రాన్ని అందిస్తున్న రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకటేశం

**హుస్నాబాద్‌రూరల్,జనవరి13,ప్రభాతవార్త**
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్‌గా కోహెడ మండలం వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన మాదాసు శ్రీనివాస్‌ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర చైర్మెన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నేపధ్యంలో సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ గోవిందు వెంకటేశం నియామక పత్రాన్ని శ్రీనివాస్‌కు అందజేశారు. కన్వీనర్‌గా ఎన్నికైన శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కొరకు ప్రాణాలు పణంగా కొట్లాడిన తెలంగాణ వాదులందరికీ న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానన్నారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర చైర్మెన్‌తో పాటు ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి,రాష్ట్ర కోఆర్డినేటర్ గోవిందు,రాష్ట్ర నాయకులు వెంకటేశం,కుమారస్వామిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలుగా రూప



నియామకం పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, జనవరి 13, ప్రభాతవార్త :**
సిద్దిపేట అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా బక్రిచెప్యాల గ్రామానికి చెందిన నరాల రూపను నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మీ శనివారం తెలిపారు. ఈ మేరకు రూపకు నియామకం పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. నూతనంగా నియామకమైన రూప మాట్లాడుతూ మండలంలో మహిళా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. ప్రభుత్వా, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని వివరించారు. తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్

**కొండపాక, జనవరి 13, ప్రభాతవార్త**
కుకునూరుపల్లి మండల పరిధిలోని కోనాయిపల్లి గ్రామానికి చెందిన దున్నపోతుల లక్ష్మి అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ మిట్టపల్లి వసంత రుషి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఒదర్చారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు రూ॥ 6 వేల ఆర్థిక సహాయంతో పాటు, 50 కిలోల బియ్యం అందించారు. అదే విదంగా దున్నపోతుల అంజయ్య రూ॥ 2 వేలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మిట్టపల్లి రామస్వామి, దున్నపోతుల భిక్షపతి, శివరాత్రి కనకయ్య, దున్నపోతుల కనకయ్య, దున్నపోతుల సమ్మయ్య, దున్నపోతుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**జహీరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:**
భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, రచయిత్రి, సామాజిక ఉద్యమ నేత్రి సావిత్రిబాయి పూలే 193వ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో శనివారం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైద్యులు డాక్టర్ సీతారామరాజు, శివబాబు, ఝరాసంగం మండల విద్యాధికారి ఎన్ శ్రీనివాస్‌లు పాల్గొని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. యువత సామాజిక ఉద్యమాలలో పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా గతంలో సేవా కార్యక్రమాలు నిర్వహించిన విశ్రాంత 10 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. దళిత సాహిత్యం అధ్యయనం, పఠనం నైపుణ్యం పెంపొందించేందుకు ఎంఈఓ శ్రీనివాస్ అంబేద్కర్ లైబ్రరి కొరకు పుస్తకాలను బహుకరించారు. కార్యక్రమంలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ వ్యవస్థాపకులు మొగులయ్య గౌతమ్, రాంచందర్ భీంవంశీ, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అశోక్, అంబేద్కర్ స్టడీ సర్కిల్ అధ్యక్షులు డి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎన్ రవికాంత్, కోశాధికారి కే బిచ్చయ్య, ఉపాధ్యక్షులు కే వెంకయ్య, కార్యవర్గ సభ్యులు డి విఠల్, బి బిచ్చయ్య, ఎస్ ముకుంద్, బి వసంత్, పాండు,, అశోక్, సుమత సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్, జిల్లా అధ్యక్షులు కరణం రవికుమార్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు లక్ష్మీకాంత్, మచ్చందర్, రాజు కుమార్, గోపాల్ పాల్గొన్నారు.



సావిత్రిబాయి జన్మదినాన్ని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం